**పత్రికా ప్రకటన -1** **తేది.05-02-2019**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందనే నమ్మకం ఉందని కేంద్ర వ్యవసాయశాఖ అధికారి అన్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి తెలిపారు. మంగళవారం సచివాలయంలో కేంద్ర వ్యవసాయశాఖ అదనపు కార్యదర్శి వసుదామిశ్రా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారి, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారధి, కమీషనర్ రాహుల్ బొజ్జా, సిసిఎల్ఏ డైరెక్టర్ కరుణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్ మాట్లాడుతూ కేంద్ర అదనపు కార్యదర్శి PMKSY పథకం వివరాలను వివరించారని, తెలంగాణ రాష్ట్రం మొదటగా ఈ పథకాన్ని అమలు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారని తెలిపారు.

---

**జారీచేసినవారు కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం**